www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

ఆదివారం 24, నవంబర్ 2024 పేజీలు: 04



# కేటీఆర్ నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం

## • అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి ఆర్.భరత్)-నవంబర్ 23:

కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో విలేకరుల సమావేశంలో నాగర్ కర్నూలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్, అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని కొండారెడ్డి పల్లిలో మాజీ సర్పంచ్ సాయి రెడ్డి ఆత్మహత్యకు ముఖ్యమంత్రి కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని మాజీ సర్పంచ్ ఆత్మ హత్యకు గ్రామంలో ఆయన ఇంటికి రోడ్డు లేకుండా చేస్తారని కేటీఆర్ చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని గ్రామ స్తుల కోరిక మేరకే ప్రభుత్వ స్థలంలో పసుల ఆసుపత్రిని నిర్మాణం చేయడం జరిగిందని ఆయన ఇంటికి దారి కూడా వదిలివేయడం జరిగిందని అయినా టిఆర్ఎస్ పార్టీ నాయకులు వివాదము లేపుతున్నారని తెలియజేశారు. వాస్తవాలు చెప్పిన కూడా మళ్లీ మాజీ మంత్రి కేటీఆర్ అదే విషయాన్ని ఆరోపణలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కొండారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ సాయిరెడ్డి ఇంటికి దారి లేనట్లు కేటీఆర్ నిరూపిస్తే తను ఎలాంటి శిక్షకైనా రాజీనామా కైనా సిద్ధంగా ఉన్నానన్నారు మాజీ సర్పంచ్ ఇంటికి దారి ఉన్నట్లు నిరూపిస్తే కేటీఆర్ దేనికి సిద్ధంగా ఉంటారో తెలియజేయాలన్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే కేటీఆర్ అబద్ధపు ప్రచారం చేస్తున్నారని వాస్తవాలు తెలుసుకోకుండా కేటీఆర్ చేస్తున్న ఆరో ప్రాణాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలియజేశారు. కేటీఆర్ కు ప్రజలే బుద్ధి చెప్పిన వారిలో మార్పు రాలేదని తెలియజేశారు. ఇప్పటి కైనా కేటీఆర్ రాజకీయ లబ్ధిల కోసం అవాస్తవ ప్రచారం చేయడము. గ్రామాల్లో వివాదాలు లేపడం మానేయాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆనంద్ కుమార్ బాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వయనాడ్‌లో ప్రియాంక జయభేరి

## రాహుల్ రికార్డు బ్రేక్ చేసి చారిత్రాత్మక గెలుపు..

- కనీవినీ ఎరుగని రికార్డు స్థాయిలో వయనాడ్‌లో ప్రియాంక గాంధీ విజయం
- ప్రియాంక గాంధీకి హార్థిక శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, మచ్చ శ్రావణ్ రాయపర్తి:

కేరళ వయనాడ్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ జయభేరి మోగించారు. సమీప ప్రత్యర్థిపై 3.94 లక్షలకు పైగా ఓట్ల మెజార్టీతో రికార్డు విజయాన్ని అందుకున్నారు వయనాడ్‌లో ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల బరిలో నిలిచిన కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ ఘన విజయం బీజేపీ నేత, సమీప అభ్యర్థి నవ్య హరిదాస్‌పై 3.94లక్షలకు పైగా ఓట్ల ఆధిక్యంతో చారిత్రాత్మక విజయాన్ని అందుకున్నారు. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఈ స్థానంలో తన సోదరుడు రాహుల్ గాంధీ సాధించిన 3.64లక్షల ఓట్ల మెజార్టీని ప్రియాంక దాటేసి రికార్డు సృష్టించారు. రెండో స్థానంలో కమ్యూనిస్టు అభ్యర్థి సత్యన్ మోకరి నిలిచారు. బీజేపీ అభ్యర్థి నవ్య మిగతా 2లో..







# మంత్రి పొన్నంను మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

3లో



# వయనాడ్‌లో ప్రియాంక జయభేరి



(మొదటిపేజీ తరువాయి..)

హరిదాస్ 10వేల ఓట్లతో మూడో స్థానంలో ఉన్నారు. 'అభివృద్ధి గురించి ఆలోచించి ప్రజలు ఓటేస్తారని భావించాను. కానీ, పోలింగ్ శాతం తక్కువగా నమోదైంది.' అని బీజేపీ అభ్యర్థి నవ్య హరిదాస్ అన్నారు. వయనాడ్‌లో 2019 లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ నేత పీపీ సునీర్‌పై 4.3 లక్షల మెజార్టీతో రాహుల్ గాంధీ విజయం సాధించారు. ఇటీవల లోక్ సభ ఎన్నికల్లో వయనాడ్ స్థానం నుంచి పోటీ చేసిన రాహుల్.. సీపీఐ నాయకురాలు అన్నీ రాజాపై 3.64 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాయ్‌బరేలీలోనూ విజయం సాధించడంతో ఆ తర్వాత ఆ స్థానాన్ని వదులుకున్నారు. ఈ క్రమంలో అక్కడ ఉప ఎన్నిక అనివార్యం కాగా.. ప్రియాంక గాంధీ రంగంలోకి దిగారు. ఝార్ఖండ్ తొలి విడత ఎన్నికలతో పాటుగా ఈ నెల 13న ఇక్కడ పోలింగ్ జరిగింది.

ప్రియాంక గాంధీ విజయంపై ఆమె భర్త రాబర్ట్ వాద్రా స్పందించారు. 'ప్రియాంక కృషిని గుర్తించిన వయనాడ్ ప్రజలకు ముందుగా ధన్యవాదాలు. ఆమె కచ్చితంగా భారీ మెజార్టీతో విజయం సాధిస్తారు. ప్రజల సమస్యలను పార్లమెంట్‌లో వినిపించేందుకు శ్రమిస్తారు. దేశ ప్రజలకు సేవ చేయాలనే ఆకాంక్ష, ఆశయంతోనే ఆమె ఎన్నికల బరిలో నిలిచారు. రికార్డు విజయం సాధించడంపై అభినందనలు.' అని రాబర్ట్ వాద్రా పేర్కొన్నారు. అటు, మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికల ఫలితాల సరళిపైనా ఆయన స్పందించారు. 'మహారాష్ట్ర ఫలితాల నుంచి పాఠాలు నేర్చుకోవాలి. ప్రజల తీర్పును గౌరవించాలి. గెలిచిన పార్టీతో కలిసి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలి. ఝార్ఖండ్ ఫలితాలపై సంతోషంగా ఉంది. ఈడీ, ఇతర దర్యాప్తు సంస్థలను ఉపయోగించి అధికార పార్టీకి బీజేపీ ఇబ్బందులు కలిగించింది. అయినా ప్రజలు సరైన నిర్ణయం తీసుకున్నారు.' అని పేర్కొన్నారు. రాజకీయాల్లో చురగ్గా పాల్గొనడంపై స్పందించిన వాద్రా.. ప్రజల కోసం తాను నిరంతరం శ్రమిస్తూనే ఉంటానని చెప్పారు. అలాంటప్పుడు పార్లమెంట్‌లోనే ఉండాల్సిన అవసరం లేదన్నారు. ప్రియాంక పార్లమెంట్‌లో ప్రజల గళాన్ని వినిపించనున్నారని.. తనకూ అలాంటి సమయం రావొచ్చని చెప్పారు. ప్రజలు ఏం కోరుకుంటారో అదే జరుగుతుందని పేర్కొన్నారు.





## జారండ్‌లో కాంగ్రెస్ విజయం.. నాయకులలో ఉత్సాహం

- భారీ మెజార్టీ గెలిచిన అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ
- బండి రమేష్ ఆధ్వర్యంలో బాలనగర్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సంబరాలు

ఫోకస్ న్యూస్, బాలానగర్ కంటోన్మెంట్-నవంబర్ 23:

ఇటీవల జరిగిన జారండ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంపై తెలంగాణ కాంగ్రెస్ నాయకులలో ఉత్సాహం నింపిందాని, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ బండి రమేష్ అన్నారు. శనివారం బాల నగర్‌లోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్ చార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో శనివారం జారండ్‌లో పార్టీ విజయానికి, పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ కేరళలోని వయనాడ్‌లో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచి, బాణాసంచా కాల్చి, సంబరాలు చేసుకున్నారు. పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ జిందాబాద్, సోనియా గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి, రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి, ప్రియాంక గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లోల్ల రాజేందర్, లక్ష్మయ్య, సంజీవ, తూము మనోజ్, శివ చౌదరి, అరుణ్, నయీమ్, నరేందర్, రమణ, బాలరాజు, సతీష్ గౌడ్, మరియు మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ప్రభుత్వంలో నిజమైన కళాకారులకు అన్యాయం జరిగింది

- రేవంత్ రెడ్డితో మాట్లాడి నిజమైన కళాకారులకు న్యాయం చేస్తాం.
- ఈనెల 25న వెన్నెల గద్దర్ ప్రమాణ స్వీకారానికి అందరూ ఆహ్వానితులే.

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్-నవంబర్ 23:

గత కెసిఆర్ ప్రభుత్వంలో అసలు సిసలైన కళాకారులకు సంస్కృతిక సారధి ఉద్యోగాలలో అన్యాయం జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి, అర్హులైన కళాకారులందరికీ న్యాయం జరిగే




విధంగా చూస్తానని, సంస్కృతిక సారథి చైర్ పర్సన్ గా నియమితులైన డాక్టర్ వెన్నెల గద్దర్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి 500 ఏళ్ల చరిత్ర ఉంది అని, అలాంటి సంస్కృతిక చరిత్రకు తనకు చైర్మన్ గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, మంత్రివర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 25న 10 గంటలకు, కావూరి హిల్స్ సంస్కృతిక కల్చరల్ భవన్ లో ప్రమాణ స్వీకార కార్యక్రమానికి, కాంగ్రెస్ పార్టీ నేతలు, గద్దరన్న అభిమానులు, ప్రతి ఒక్కరు హాజరై తనను ఆశీర్వదించాలని వెన్నెల గద్దర్ కోరారు.



## యావత్ మాల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి బాల సాహెబ్ మగ్లేకర్ 10వేల మెజార్టీతో గెలుపు

అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-నవంబర్ 23:

యావత్ మాల్ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జిగా వ్యవహరించిన..డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ యావత్ మాల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా నాయకులను సమన్వయం చేస్తూ, నెల రోజులపాటు నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో తిరుగుతూ బూత్ సాయి నుండి, పార్టీ బలోపేతం నియోజకవర్గ నాయకుల సమన్వయం మరియు బూత్ సాయి నుండి ఓటర్ మ్యాపింగ్, పోల్ మేనేజ్మెంట్ చేస్తూ.మహారాష్ట్ర యావత్ మాల్ అసెంబ్లీ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాల సాహెబ్ గెలుపుకుకృషి చేయడంతో పదివేల ఓట్ల మెజార్టీతో గెలుపొందడం జరిగినది. ఈ గెలుపుకు కృషి చేసిన అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు కార్యకర్తలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రభుత్వం చేపట్టే సర్వేకు ప్రజలందరూ సహకరించాలి

- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జంపన ప్రతాప్

ఫోకస్ న్యూస్, (సికింద్రాబాద్ కంటోన్మెంట్)-నవంబర్ 23:

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వే కంటోన్మెంట్ నియోజకవర్గంలో విజయవంతంగా కొనసాగుతోందని, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన ప్రతాప్ అన్నారు. బోయిన్ పల్లి న్యూ సిటీ కాలనిలోని జంపన ప్రతాప్ నివాసంలో సమగ్ర సర్వే ఎన్యుమరేటర్లు సర్వే నిర్వహించారు. జంపన ప్రతాప్ కుటుంభ సభ్యుల వివరాలను అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... ప్రభుత్వం చేపట్టే సర్వేపై ఎలాంటి అపోహలు వద్దని, ప్రతి ఒక్కరు ఎన్యుమరేటర్లకు సహకరించి వివరాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జంపన ప్రతాప్ కుటుంభ సభ్యులు, అధికారులు అనూష, సుమతి, ధఫేదార్ విజయ్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు భద్రత కల్పించడమే పోలీసు శాఖ లక్ష్యం

-జిల్లా ఎస్పీ రావుల గిరిధర్
-వనపర్తిలోని జంగాల గుట్టలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు
-250 ఇల్లు సోదా చేసి 30 వాహనాలను సీజ్ పోలీసులు



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:
నేరాల నియంత్రణతో పాటు ప్రజలకు భద్రత కల్పించడమే పోలీసు శాఖ లక్ష్యమని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని జంగాల గుట్టలో అదనపు ఎస్పి రామదాసు తేజావత్, డీఎస్పీ వెంకటేశ్వరరావు, వనపర్తి సిఐ కృష్ణల ఆధ్వర్యంలో చేపట్టిన కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమానికి ఎస్పి రావుల గిరిధర్ హాజరై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సుమారు 80 మంది పోలీసు సిబ్బందితో కలిసి 250 ఇళ్లను సోదాలు చేశారు. ఉదయం 5:30 నుంచి 7 గంటల వరకు నిర్వహించిన కార్డెన్ అండ్ సెర్చ్ లో పత్రాలు సరిగా లేని వాహనాలతో పాటు నంబర్ ప్లేట్ లేని 2 కార్లు, 3 ఆటోలు, 25 ద్విచక్ర వాహనాలను రూరల్ పోలీసు స్టేషన్ కు తరలించి సీజ్ చేశారు. అనంతరం కాలనీవాసులను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ నేరాల నిర్మూలనకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు రక్షణ, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం కొత్త వ్యక్తులను గుర్తించడం జరుగుతుందన్నారు. స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలు అమర్చుకోవాలని కాలనీలో ఎవరైనా కొత్తవారు కనిపిస్తే 100 కు బయలు చేయాలని కోరారు. ఇటీవల సైబర్ నేరాలు అధికంగా పెరిగాయని వాటి వల్ల ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. యువత డ్రగ్స్, మాదకద్రవ్యాలు, గంజాయి వంటి మత్తు



పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో కొత్తకోట సీఐ రాంబాబు, సాయుధ దళ రిజర్వు ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి, వివిధ పోలీసు స్టేషన్ల ఎస్సైలు, ఏ ఎస్ ఐ లు, హెడ్ కానిస్టేబుల్లు, హోం గార్డ్స్, మహిళా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో రథసారథి శ్రీమతి గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో క్రియాశీల సభ్యత్వ సమీక్ష సమావేశం

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి) నవంబర్ :23



సంగారెడ్డి జిల్లా రథసారథి శ్రీమతి గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో క్రియాశీల సభ్యత్వం సమీక్ష స మా వే శ ం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ బిజెపి రాష్ట్ర ట్రెజరర్ శాంత కుమార్ రావడం జరిగింది కావున సంగారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి రాష్ట్ర, జిల్లా పదాధికారులు నాయకులు, జిల్లా క్రియాశీల సభ్యత్వ మరియు మెంబర్షిప్ కన్వీనర్ కో -కన్వీనర్లు, జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లు, అసెంబ్లీ కన్వీనర్లు కో కన్వీనర్ లు, మండల్ మున్సిపల్ మరియు డివిజన్ అధ్యక్షులు , ఇంచార్జ్ రిటర్నింగ్ ఆఫీసర్లు , ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 23
పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి శనివారం బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ను వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తొర్రూరు పట్టణ బస్టాండ్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేయగా,అందుకు వారు సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేస్తామని ప్రకటించినట్లు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూరు పట్టణం వరంగల్, ఖమ్మం, హైదరాబాద్,సూర్యాపేట,నర్సంపేట, మహబూబాబాద్, జిల్లాలకు ప్రధాన కూడలిగా ఉండి మారుమూల గ్రామాలు తండాలతో తొర్రూరు పట్టణం విస్తరించడంతో ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందని. జిల్లా స్థాయికి తగ్గట్టుగా తొర్రూర్ డివిజన్ కేంద్రాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని వివరించినట్లు ఆ లేఖలోని అంశాలను తెలిపారు.

# చలికాలంలో తీసుకోవాలిసిన జాగ్రతలు

జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ జి మురళీధర్




మహబూబాబాద్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 23
చలితీవ్రత క్రమంగా పెరుగుతోంది. ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి.రాత్రి వేళ పొగ మంచుతో కూడిన గాలులు వీస్తున్నాయి రానున్న రోజుల్లో చలితీవ్రత మరింత పెరిగే అవకాశం ఉండడంతో అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నట్టు జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ జి మురళీధర్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ముఖ్యంగా జలుబు, దగ్గు, జ్వరం, శ్వాస సంబంధిత సమస్యలు ఏర్పడే ప్రమాదముందని ఈ నేపథ్యంలో ముఖ్యంగా వృద్ధులు, చిన్నారుల ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలని ఎందుకంటే వారిలో రోగ నిరోదక శక్తి తక్కువగా ఉంటుందని పేర్కొన్నారు.

**చలికాలంలో వచ్చే వ్యాధులు**

చలి కారణంగా జ్వరం వంటిపై దద్దుర్లు రావచ్చు. దగ్గు, ముక్కు కారడం, శ్వాస సంబంధిత సమస్యలు, గొంతు నొప్పి, తుమ్ములు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి లక్షణాలు ఉన్న చిన్నారుల ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ ఏర్పడి నిమోనియా బారిన పడే అవకాశం ఉందని, గాలిద్వారా సూక్ష్మ జీవులు శరీరంలో ప్రవేశించి తెల్ల రక్తకణాలను నిర్వీర్యం చేయడంతో రోగ నిరోధక శక్తి తగ్గుతుందని కాబట్టి ప్రజలు క్రింద తెలిపిన జాగ్రతలు పాటించాలని తెలిపారు. చిన్న పిల్లలు వెచ్చగా ఉండటానికి స్వెటర్లు వేసి చెవులకు వెచ్చదనం కోసం టోపి పెట్టాలి. వీలైతే కాళ్లకు చేతులకు సాక్సులు, గ్లౌస్ లు వేయాలని నెలల వయసు గల చిన్నారులను తల్లి పొత్తిళ్లలో పడుకోబెట్టాలని, ఉదయం పూట ఎండలో ఉంచాలని, చిన్నారులతో ఉదయం ప్రయాణాలు చేయొద్దని,పిల్లలకు అవసరమైన అన్ని టీకాలు ఇప్పించాలని, రాత్రి వేళల్లో చల్లగాలి రాకుండా ఇంట్లో కిటికిలు తలుపులు మూసి వేసి వెచ్చదనం కోసం వేడి నిచ్చే హైవోల్టేజీ బల్బులను వేయాలని, ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు వాడకూడదని కాచి చల్లార్చిన నీటిని తాగించాలని. వేడి వేడి ఆహార పదార్థాలను

## చెరువులోకి చేపపిల్లలను వదిలిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

ఫోకస్ న్యూస్ ప్రతినిధి సదాశివపేట్ (టౌన్) నవంబర్ :23



చెరువులపై ఆధా రపడి జీవ నోపాధి పొందుతున్న మత్స్యకారు లకు అన్ని రకాల చేపపిల్లలను సకాలంలో అం దజేయాలి సం గారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. సదాశివపేటలోని ఉబా చెరువులో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు స్థానిక బిఆర్ఎస్ నేతలతో కలసి 28 వేల చేపపిల్లలని వదిలిపెట్టారు. ఫిషరీస్ %ూణ%, మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, నాయకులు శివరాజ్ పాటిల్, కౌన్సిలర్లు సాతని శ్రీశైలం, ఇంద్రమోహన్.

## హైమాక్స్ లైట్లు ప్రారంభించిన వైస్ చైర్మన్ చింతా గోపాల్

ఫోకస్ న్యూస్ ప్రతినిధి సదాశివపేట్ (టౌన్) నవంబర్ :23



సదాశివపేట పట్టణంలో రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావు నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాక్స్ లైట్లను శనివారం మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ లు కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలో గాంధీ చౌక్ వద్ద, శ్రీకృష్ణ నగర్ కాలనీ ఆరవ వార్డులో, కబరస్థాన్ ల లో ప్రజల సౌకర్యార్థం హైమాక్స్ లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఐమాక్స్ లైట్ల ఏర్పాటుకు కృషి చేసిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ లు సాతాని శ్రీశైలం , ఇంద్రమోహన్ గౌడ్,ఆకుల శివ, ప్రకాష్,శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు మోబిన్, నాగుల విజయకుమార్, ఖాజా, బరాడి శివ,మంబిగారి ఆంజనేయులు , నాగరాజ్, నాసర్ పాల్గొన్నారు.

## జర్నలిస్టులు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించండి

-జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు సంక్షేమ నిధి నుండి పెన్షన్ పొందుతున్న పెన్షన్ దారులు వెంటనే లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 30 లోపు పెన్షన్దారులు జిల్లా పౌర సంబంధాల అధికారి ముందుకు వస్తే అక్కడే లైఫ్ సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుందని సకాలంలో లైఫ్ సర్టిఫికెట్ సమర్పించని వారి పెన్షన్ నిలుపుదల చేసే అవకాశం ఉందని సూచించారు.



# ఉత్సాహంగా దివ్యాంగుల జిల్లా స్థాయి ఆటల పోటీలు

మహబూబాబాద్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 23

ప్రతి ఏటా డిసెంబర్ మూడో తారీఖున అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించే క్రమంలో శనివారం మహిళ,శిశు,దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని ఎన్.టి.ఆర్. స్టేడియం నందు జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలను జిల్లా సంక్షేమ అధికారి శిరీష ప్రారంభించి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మనోధైర్యాన్ని మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. దివ్యాంగుల తో క్యారమ్స్, చెస్,షార్ట్ పుట్ వేసి దివ్యాంగులను ప్రోత్సాహపరిచారు. అదేవిధంగా ఈ క్రీడల్లో గెలుపొందిన వారు రాష్ట్రస్థాయిలో జరగబోయే క్రీడల పోటీలో పాల్గొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. దివ్యాంగులను ప్రోత్సహించడంలో భాగంగా ప్రతి ఏటా జిల్లా స్థాయిలో క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కేటగిరి వైజ్ సీనియర్స్, జూనియర్స్ విజేతలు ఎంపిక చేసి విజేతలకు



బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఓ.జ్యోతి, పి.ఈ.టి.లు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, దివ్యాంగుల అసోసియేషన్స్ సభ్యులు బోర్ల ఉపేందర్ గౌడ్,మలుసురు, సయ్యద్ ఖాజ, రషేదా, యాకూబ్ పాషా, వినోద్ రెడ్డి, కృష్ణయ్య, వి.సాగర్, సుదర్శన్, రమేష్ సిబ్బంది బి.రాజు, పి.వెంకన్న, బిక్షపతి, వర ప్రసాద్.అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఓ.జ్యోతి పి.ఈ.టి.లు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, దివ్యాంగుల అసోసియేషన్స్ సభ్యులు బోర్ల ఉపేందర్ గౌడ్, మలుసురు,



సయ్యద్ ఖాజ, రషేదా, యాకూబ్ పాషా, వినోద్ రెడ్డి, కృష్ణయ్య, వి.సాగర్, సుదర్శన్, రమేష్ మరియు సిబ్బంది బి.రాజు,పి.వెంకన్న, బిక్షపతి, వర ప్రసాద్ పాల్గొన్నారు.



## అంగట్లో వ్యాపారస్తులకు ప్రజలకు సెల్ ఫోన్ నేరాల పట్ల అవగాహన సదస్సు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి ) నవంబర్ :23

వికారాబాద్ జిల్లా మోమిన్ పేట లోని బసవేశ్వర విగ్రహం వద్ద అంగడి లో మోమిన్ పేట పోలీస్ సిబ్బంది సూచనలు ఇవ్వనైనది. అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పుండరీకము మాట్లాడుతూ.అంగడి లో కూరగాయలు కొనే సమయంలో కూరగాయలు అమ్మే సమయంలో సెల్ ఫోన్లు దొంగతనం జరుగుతుంటాయి సెల్ ఫోన్లు ఎప్పుడైనా షర్ట్ జేబులో పైకి కనిపించేటట్లుగా పెట్టుకోరాదు అదేవిధంగా చిల్లర డబ్బులే పెట్టుకోవాలి. సమాజంలో పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల, ఆర్థిక నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ మీరు గాని మీ బంధువులు వ్యాపారస్తులు సైబర్ నేరాల లో డబ్బులు కోల్పోయినచో ఎక్కడ ఉన్నా కూడా వెంటనే టోల్ ఫ్రీ నంబర్ (1930 ) కు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలపాలని సూచించినారు. మరియు ఎవరైనా వచ్చి అపరిచిత వ్యక్తులు ౦923230268518 ఈ సిరీస్ నా ఫోన్ నెంబర్ నుండి ( వాట్సప్ కాల్ ) పోలీస్ %ఖా% కాల్స్ వస్తే ఫోన్ మాట్లాడవద్దని సూచించినారు అపరిచిత వ్యక్తులకు ఫోన్ పే గూగుల్ పే ద్వారా డబ్బులు పంప వద్దని మోసపూరిత మాటలు నమ్మి డబ్బులు వేయవద్దు అని సూచించినారు. ఎవరైనా కొత్త వ్యక్తులు వ్యాపారస్తుల వద్దకు వచ్చి మా బంధువులు ఆసుపత్రిలో ఉన్నారని మా వద్ద ఆన్లైన్లో డబ్బులు ఉన్నాయని మాకు నగదు ఇవ్వమని మోసపూరిత మాటలు చెప్పి, ( ఫోన్ పే ) ద్వారా డబ్బులు వేసినట్లుగా చూయించి నగదు డబ్బు తీసుకొని పోరారు అయితారు మీ ఫోన్లలో డబ్బులు జమ కావు. అందువల్ల ఇలాంటి మోసాలు నమ్మి మీరు మోసపోవద్దు అని సూచించినారు. మరియు మేకల వ్యాపారుల వద్దకు మేకలు కొనుగోలు చేస్తామని బేరం ఆడి మేకల వ్యాపారులకు( ఫోన్ పే ) లో డబ్బులు వేసినట్లుగా చూయించి మేకలను తీసుకెళ్తారు, ఆ తరువాత సంబంధిత మేకల్ వ్యాపారుల వద్ద డబ్బులు జమ కావు. ఇలాంటి మోసాలు అంగడిలో చాలా జరుగు తున్నాయి. కావున వ్యాపారస్తులు జాగ్రత్తగా ఉండాలి అన్ని సూచించినారు. ఈ కార్యక్రమంలో మోమిన్పేట పోలీసు హెడ్ కానిస్టేబుల్ బలరాం, కానిస్టేబుల్స్ శ్రీశైలం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దేవాలయాల పరిసరాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

### దేవాలయాల కమిటీ సభ్యులతో డిసిపి సమావేశం

### సమావేశంలో మాట్లాడుతున్న నార్త్ జోన్ డిసిపి రష్మీపెరుమాళ్ .

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 23:



గత కొంత కాలంగా దేవాలయాల పైన జరుగుతున్న దాడులు దేవాలయాలలో జరుగుతున్న దొంగతనాలు జరుగుతున్నాయని, ఆలయాల నిర్వాహకులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, నార్త్ జోన్ డిసిపిహరశ్మీ పెరుమాళ్ అన్నారు. శనివారం కంటోన్మెంట్ నియోజకవర్గం బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధి డైమండ్ పాయింటు లోని గాయత్రి గార్డెన్ లో, సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి, డి.ఐ సర్దార్ నాయక్, వివిధ ఇన్స్పెక్టర్ల సమన్వయంలో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి నార్త్ జోన్ డిసిపిరశ్మీ పెరుమాళ్, డిసిపి అశోక్ లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దేవాలయాల నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగర్తల పైన అవగాహన కల్పించారు. సందర్భంగా డిసిపి రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ...హపోలీసులు ఏర్పాటు చేసిన ఈహకార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరు అభినందనీయులని పేర్కొన్నారు. దేవాలయాల పరిరక్షణకు ప్రజలను భాగస్వాములు చేస్తూ దేవాలయాలను కాపాడుకోవాలని అన్నారు. దేవాలయాలు, ప్రార్థన మందిరాలలో ఎలాంటి ఘటనలకు తావులేకుండా ఆయా ప్రాంతాలలో హసీసీ కెమెరాలను తప్పకుండహఏర్పాటు చేసుకో వాలని సూచించారు. ఎక్కడా ఎలాంటి చోరీలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. పోలీసు సిబ్బంది కూడా నిఘా ఉంచుతుందన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాల న్నారు. నిర్వాహకులు, కమిటీ సభ్యులతో పాటు స్థానిక ప్రజలు నిత్యం గమనిస్తూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ ఏసిపి గోపాల్ కృష్ణ మూర్తి,హగోపాల్ పురం ఏసిపి సుబ్బయ్య, తిరుమలగిరి కెసిపి రమేష్, లతో పాటు వివిధ పోలీస్ స్టేషన్ ల ఇన్స్పుక్టర్ లు, ఎస్సై లు, సిబందితో పాటు, దేవాలయాల నిర్వాహకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పేదింటి విద్యా కుసుమం 5 ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

ఒక్కగా నొక్క ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే గగనమైన ఈ పోటీ ప్రపంచంలో ఏకంగా ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఔరా అనిపించుకున్నాడో పేదింటి కుసుమం. కోడేరు మండలం కదిరేపాడుకు చెందిన పసుపునూరి పార్వతమ్మ, బాలయ్య దంపతుల కుమారుడు



నరసింహస్వామి ఒకటి నుంచి ఎనిమిదవ తరగతి వరకు స్వగ్రామం కదిరేపాడులో చదువుకున్నాడు. 9 నుంచి ఇంటర్మీడియట్ వరకు వనపర్తిలో చదివి డిగ్రీ హైదరాబాదులో పూర్తి చేశాడు. ఆ తర్వాత దూరవిద్య ద్వారా రామ్ రెడ్డి కళాశాలలో పిజీ పూర్తి చేసిన అనంతరం ఉద్యోగాలు లేక జీవనోపాధి కోసం లిఫ్ట్ మెకానిక్ గా పని చేస్తూ తన గురువు జాన్ సూచన మేరకు ఈ ఏడాది వెలువడిన గురుకుల ఫలితాలలో టీజీటీ ఇంగ్లీష్, పిజిటి ఇంగ్లీష్, జేఎల్ ఇంగ్లీష్, టీజీటీ సోషల్ స్టడీస్ లలో నాలుగు ఉద్యోగాలు సాధించి ప్రస్తుతం మహాత్మ జ్యోతిరావు పూలే జూనియర్ కళాశాల చిట్యాలలో లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా వెలువడిన టీజీపీఎస్సీ పరీక్షా ఫలితాలలో జూనియర్ లెక్చరర్ (ఇంగ్లీష్) గా ఉద్యోగం సంపాదించాడు. దీంతో ఒకే ఏడాదిలో ఐదు ఉద్యోగాలు సాధించి కదిరేపాడు, పొరుగున ఉన్న మైలారం గ్రామస్తులకు ఆదర్శంగా నిలిచాడు. ఈ సందర్భంగా నరసింహస్వామిని రెండు గ్రామాల ప్రజలతోపాటు ఆయన బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## డిఈఓ రవీందర్ రెడ్డిని సన్మానించిన ఎస్టియు నాయకులు

### ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 23

నూతన విద్యాశాఖ అధికారిగా ఏ.రవీందర్ రెడ్డి ఇటీవల బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శనివారం ఎస్టియు జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి ఆధ్వర్యంలో జిల్లా కమిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్టియు



జిల్లా అధ్యక్షుడు సుధాకరాచారి మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో ఉన్న పాఠశాలలో నెలకొన్న విద్యారంగ సమస్యలన్నిటిని చర్చించామని తెలిపారు.సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలని డీఈఓకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా విద్యా రంగంలో అగ్రగామిగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ యాకూబ్ రెడ్డి,కార్యదర్శి చంద్రమౌళి,జిల్లా ఉపాధ్యక్షురాలు శకుంతల, మండల ప్రధాన కార్యదర్శి జి.శ్రీను, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## ఈ-కామర్స్ వేర్ హౌస్ లలో ఉద్యోగ అవకాశాలు

### జిల్లా ఉపాధి అధికారి టి రజిత

మహబూబాబాద్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్.23



జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో కే.ఎల్ టెక్నికల్ సర్వీసెస్, హైదరాబాదు వారి ద్వారా ఈ-కామర్స్ వేర్హౌసులలో( మేడ్చల్ దగ్గర ఈ కామర్స్ గిడ్డంగులు)లలో ప్యాకింగ్, నిల్వ చేయడము, లోడ్ చేయడము మరియు అన్లోడ్ వంటి ఉద్యోగాలలో పనిచేయుటకు పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఇంగ్లీషు భాష పరిజ్ఞానం కలిగి స్త్రీ పురుష అర్హత కలిగిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలను అందించుటకుగాను తేదీ 26.11 2024 మంగళవారం రోజున జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి రజిత పేర్కొన్నారు. అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు తేదీ 26.11.2024 న ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు ఐ.డి.ఓ.సి లోని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కార్యాలయం, రూం. నెం.25 రెండవ అంతస్థు లో జరుగు జాబ్ మేళాకు తమ రెజ్యూమ్, ఆధార్ బ్యాంకు ఖాతా వివరాలు విద్యార్హత కాపీలు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.